Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 3 సంచిక : 12 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 12 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 11 January 2026 PAGES : 8 PRICE : 3/-

# వ్యవసాయానికి ఆటంకం లేకుండా ఉపాధి..

## 'జీ రామ్ జీ'పై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




**ఉపాధి హామీ స్థానంలో వచ్చిన 'జీ రామ్ జీ' పథకంపై సీఎం చంద్రబాబు సమీక్ష**
**ఉపాధి కల్పనతో పాటు గ్రామాల్లో ఆస్తుల సృష్టి లక్ష్యంగా అమలుకు ఆదేశం**
**కూటమి భాగస్వాములైన బీజేపీ, జనసేన నేతలతో సీఎం భేటీ**
**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా పథకం అమలుకు ప్రణాళిక**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్) – వీబీ జీ రామ్ జీ' పథకాన్ని పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులను సృష్టించేలా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) స్థానంలో వచ్చిన ఈ నూతన పథకంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కూటమి పక్షాలు ఉమ్మడిగా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. శనివారం నాడు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రి, జనసేన నేత కందుల దుర్గేష్ సమావేశమయ్యారు. ఈ భేటీలో 'జీ రామ్ జీ' పథకం అమలు, దాని ద్వారా రాష్ట్రానికి ఒనగూరే ప్రయోజనాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పాత పథకంతో పోలిస్తే, -మిగతా 2లో

## రాష్ట్రంలో నీటి బడ్జెట్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**

అందరికీ ఆర్థిక బడ్జెట్ తెలుసు. ఏటా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందు కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న, రాష్ట్ర ప్రభుత్వం మార్చిలోపు శాసనసభకు బడ్జెట్ సమర్పిస్తుంది. ఎన్ని లక్షల కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయనుందో ప్రకటిస్తుంది. ఏ రూపేణా ఎంత రాబడి వచ్చే అవకాశం ఉంది? ఎంత అప్పు చేయాల్సి ఉంటుంది? తదితర అంచనాలు రూపొందించి ఆ మేరకు సభ ఆమోదంతో ఖర్చు చేస్తుంది. అదే తరహాలో 2026-27 నీటి సంవత్సరాని(జూన్ 1 నుంచి మే 31 వరకు)కి నీటి బడ్జెట్‌ను సిద్ధం చేయించారు సీఎం చంద్రబాబు. జలవనరులశాఖ తొలిసారి ఈ నీటి బడ్జెట్‌ను తయారు చేసింది.

ఆ మేరకు వచ్చే నీటి సంవత్సరంలో 1,490 టీఎంసీల మేర అవసరాలు ఉంటాయని తేల్చడంతో పాటు నీటి లభ్యతపై కూడా అంచనాలను రూపొందించింది. -మిగతా 2లో

## చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకుని శక్తిమంతమైన భారత్‌ను నిర్మిద్దాం




**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 10)**

భారతదేశ స్వాతంత్ర్యం ఎన్నో త్యాగాల ఫలితమని, వాటి వెనుక ఉన్న బాధ, అవమానం, నష్టాలను యువత ఎప్పటికీ మరిచిపోవద్దని జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సూచించారు. దిల్లీలోని భారత మండపంలో నిర్వహిస్తోన్న 'వికసిత భారత్ యువనాయకుల సంవాదం-2026' ప్రారంభ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఆయన ప్రసంగించారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకొని శక్తిమంతమైన భారత్‌ను నిర్మించాలని యువతకు పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం ఒక్క రోజులో సాధించిన విజయం కాదని డోభాల్ తెలిపారు. మన ముందు తరాలు గొప్ప త్యాగాలు చేశాయన్నారు. 'ఎంతోమంది ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. మన గ్రామాలు కాలిపోయాయి. -మిగతా 2లో

## సజ్జల వల్లే జగన్ 151 నుంచి 11 సీట్లకు పడిపోయాడు: బీటీ నాయుడు

**వైసీపీ నేతలు వణికిపోయే పరిస్థితికి సజ్జలే కారణమన్న బీటీ నాయుడు**
**ప్రభుత్వ సలహాదారుడిగా ప్రజల సొమ్ము కాజేశాడని ఆరోపణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**




వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఘాటు వ్యాఖ్యలు చేశారు. సజ్జల ఇచ్చిన సలహాల వల్లే జగన్ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు గజగజ వణికిపోయే స్థితి రావడానికి సజ్జలే కారణమని చెప్పారు. సజ్జల కనీసం వార్డు మెంబర్ కూడా కాలేదని, అలాంటి వ్యక్తి చట్టసభలు, ప్రభుత్వ విధానాలు, పాలసీలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సజ్జల స్వయంగా మాట్లాడుతున్నారా లేక తాడేపల్లి ప్యాలెస్‌లో బందీగా ఉన్న జగన్ మాట్లాడిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ రోజు సజ్జల మాటలు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, సొంత పార్టీలోనే ఆయనను ఛీ కొడుతున్నారని, -మిగతా 2లో

## 'అమరావతి సచివాలయంతో హైదరాబాద్ సచివాలయాన్ని పోల్చలేం'



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**

అమరావతి సచివాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఇక్కడ ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతుల కార్యాలయాలు -మిగతా 2లో

## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు: సజ్జల రామకృష్ణారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**

వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. -మిగతా 2లో


# శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీమతి శాఖమూరు సుశీల దేవి గారు.
W/o Late CA. శాఖమూరు శ్రీరామమూర్తి గారు.

కిరణానికి చీకటి లేదు...
మువ్వకు మౌనం లేదు...
మీకు మరణం లేదు...
ఎప్పటికీ మా మదిలో...

మీ కుమారులు
శాఖమూరు సురేష్ బాబు శాఖమూరు చంద్రశేఖర్ శాఖమూరు శ్రీనివాస్
మరియు కుటుంబ సభ్యులు

అంత్యక్రియలు ఈ రోజు మా స్వగృహం నుండి
10:30 AM, Sunday, 11th January 2026, New Victory Villa, Kirlampudi Layout, next to Orange Business Center, (former GVMC Guest House), Vishakapatnam.


## సంక్రాంతి... స్వగతాలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 10)**

హరిదాసులు గొంతెత్తి పాడుతున్నారు. గంగిరెద్దుల వాళ్లు బసవన్నలతో కలిసి పల్లెల వైపు వెళ్తున్నారు. కొత్తల్లుళ్లు అత్తారింట్లో రాచమర్యాదలు అందుకుంటున్నారు. నేతి అరిసెలు అతిథులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. పుంజులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థుల్లా టెన్షన్ పడిపోతున్నాయి. తెలుగమ్మాయిలు ఏ ముగ్గేస్తే ఎన్ని లైకులొస్తాయన్నది లెక్కలేసుకుంటున్నారు. ఆ మొహాల్లో పండగ ఆనందంతోపాటూ పిసరంత ఆందోళనా కనిపిస్తోంది. అది కాలమాన పరిస్థితుల పట్ల కలవరం కావచ్చు. ఆ నిరాశా తాత్కాలికమే. అంతలోనే ఆశావాదం, ఆకాశయాత్రకు సిద్ధమైన పతంగిలా రెక్కలు విదుల్చుకుంటుంది. భోగిమంటలతో చీకటిని తరిమేసినట్టు, ధాన్యపురాశులతో దరిద్రలక్ష్మిని సాగనంపినట్టు... నిండైన ఆత్మవిశ్వాసంతో నిజ జీవితంలోని సవాళ్లనూ ఎదిరించగలమనే నమ్మకాన్ని కలిగిస్తుంది. కాలం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణానికీ, కాలసాక్షి ధనుస్సు నుంచి మకరరాశికీ మారిపోయే సమయమిది. ప్రకృతే కాదు, పెద్ద పండగతో ముడిపడిన ప్రతి పాత్రా ఆ మార్పు తీర్పును ఆమోదిస్తోంది. గతాన్ని గుర్తుచేసుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ, భవిష్యత్ ప్రణాళికలు రచించుకుంటోంది. ఆ అంతర్మథనాన్ని మనమూ ఆలకిద్దాం...

**ఏ ముగ్గుకు... ఎన్ని లైకులో?**

**తెలుగమ్మాయి రంగుల కల :** తెలుగింటి ఆడపిల్ల... అక్షరాల కంటే ముందే ముగ్గులు దిద్దుకుంటుంది. అమ్మాయితో పాటే, ఆమె చేతి ముగ్గూ పెరిగి పెద్దవుతుంది. ఆ అనుబంధం అపురూపం. అందుకేనేమో, సంక్రాంతి రంగవల్లికకు ఓ రూపం ఇస్తున్న వేళ... నాతో నేను మాట్లాడుకున్నట్టే ఉంటుంది. చుక్కలు కలుపుతుంటే... బతుకులోని చిక్కులన్నీ వీడిపోతున్నట్టు అనిపిస్తుంది. రంగులు అద్దుతుంటే... జీవితం పంచవర్ణ చిత్రంలా కనిపిస్తుంది. చిలకల ముగ్గేస్తున్న క్షణంలో... కలికి చిలకల కొలికిని నేను. కమలం ముగ్గేస్తున్న సమయంలో... కమలాక్షి, కమలప్రియ, కమలాలయ- అన్నీ నేనే. ప్రమిదల ముగ్గేస్తున్న పారవశ్యంలో... పరమాత్మ ముందు వెలిగించిన దీపాన్ని నేను. సంక్రాంతి... నా మట్టుకు నాకు పెద్దపండగే కాదు, పెద్ద పరీక్ష కూడా. నా ముగ్గుకు సాటీపోటీ ఉండకూడదు. ఊరు ఊరంతా ఆ ముచ్చట్లే చెప్పుకోవాలి. -మిగతా 2లో

# వ్యవసాయానికి ఆటంకం లేకుండా ఉపాధి..

కొత్త మార్గదర్శకాల ప్రకారం 25 రోజులు అదనపు ఉపాధి లభిస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిబంధనలు రూపొందించడం శుభపరిణామం. దీనివల్ల కూలీలు, రైతులు ఇద్దరికీ మేలు జరుగుతుంది," అని వివరించారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నరేగా నిధులతో సుమారు 25 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేసి గ్రామాల్లో ఆస్తులు సృష్టించామని, కానీ గత ప్రభుత్వం ఆస్తుల కల్పనను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు విమర్శించారు. "జీ రామ్ జీ పథకాన్ని పక్కాగా అమలు చేయడం ద్వారా గ్రామాల్లో అనేక మౌలిక వసతులు కల్పించవచ్చు. నరేగాలో లేని సోలార్ లైటింగ్ సిస్టమ్స్ ఏర్పాటు వంటి పనులను కూడా ఈ పథకం కింద చేపట్టే వెసులుబాటు ఉంది. ఇది గ్రామాల రూపురేఖలను మారుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలతో అనుసంధానం**

కూటమి ప్రభుత్వం నిర్దేశించుకున్న 10 సూత్రాల ఆధారంగా రాష్ట్రాభివృద్ధికి 'జీ రామ్ జీ' పథకాన్ని అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. "కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకుంటే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఈ స్కీం కింద గోకులాల నిర్మాణం, పశుగ్రాసం పెంపకం, ప్లాంటేషన్ వంటివి చేపట్టి ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో అనుసంధానించి ప్రతి ఇంటికి తాగునీరు అందించవచ్చు. పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణం, మరమ్మతుల ద్వారా ఆస్తులను అభివృద్ధి చేసుకోవచ్చు" అని చంద్రబాబు అన్నారు.

ఏ పనులు చేపట్టాలనే దానిపై గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలని, పనుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడం ద్వారా పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చిస్తామని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనూ కూటమి నేతలు సమావేశమై ఆయన సూచనలు తీసుకోవాలని తెలిపారు.

**మౌలిక వసతుల కల్పనకు అవకాశం: మంత్రి దుర్గేష్**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో ఎన్నో ఆస్తులు సృష్టించారని గుర్తుచేశారు. "జీ రామ్ జీ పథకంతో నీటి భద్రత, మౌలిక వసతులు, జీవనోపాధికి భరోసా లభిస్తుంది. చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంచవచ్చు. అవినీతికి తావులేకుండా పటిష్టమైన నిబంధనలతో ఈ పథకాన్ని రూపొందించారు" అని అన్నారు.

**అవినీతికి ఆస్కారం లేని విధానం: మాధవ్**

బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ మాట్లాడుతూ, 'జీ రామ్ జీ' పథకంలో అవినీతిని అరికట్టేందుకు పూర్తిస్థాయిలో సాంకేతికతను వినియోగిస్తున్నారని తెలిపారు. "జియో రిఫరెన్స్, బయోమెట్రిక్ జియో స్పేషియల్ టెక్నాలజీతో పనులను పర్యవేక్షిస్తారు. వేతనాల చెల్లింపుల్లో జాప్యం ఉండదు. పీఎం గతిశక్తితో అనుసంధానం చేయడం ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ చేరతాయి. చంద్రబాబు నాయకత్వంలో ఈ పథకం ఏపీలో సమర్థవంతంగా అమలవుతుందన్న నమ్మకం ఉంది" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో నీటి బడ్జెట్

అసలు నీటి లభ్యతను ఎలా లెక్క కడతారు అన్న సందేహాలు రావచ్చు. సాధారణంగా జిల్లాల్లో నీటిఅభివృద్ధి మండలి సమావేశాల సమయంలోను, తుంగభద్ర వంటి బోర్డుల్లో ముందే నీటి అంచనాలు లెక్కిస్తారు. పాత సంవత్సరాల్లో నీటి లభ్యత సరళిఆధారంగా లెక్కలు కడతారు. ఒకసారి అంచనాలు సరిపోవచ్చు, మరోసారి తప్పవచ్చు. వాతావరణ అంచనాలు కూడా తీసుకుంటారు. ఆ రకంగా లెక్కించి రాష్ట్రంలోని నదుల్లో వచ్చే నీటి సంవత్సరంలో రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని లెక్కలు వేశారు. అన్నీ పోను 2027 రబీ ముగిసే సమయానికి 75 టీఎంసీల మిగులు నీళ్లు ఉంటాయనేది జలవనరులశాఖ ప్రస్తుత లెక్క.

**ఈ జూన్ నాటికి 133 టీఎంసీల మిగులు..**

ప్రస్తుత నీటి సంవత్సరంలో 2026 జనవరి 1 నాటికి 504 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. భారీ నీటిపారుదల ప్రాజెక్టుల్లో 475 టీఎంసీలు, మధ్య తరహా ప్రాజెక్టుల్లో 29 టీఎంసీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 1,106 టీఎంసీలు ఉంది. ఈ రిజర్వా యర్లలో వినియోగించుకునేందుకు నిల్వ చేయదగ్గ నీరు 846 టీఎంసీలు. మిగిలిన నీళ్లు డెడ్‌స్టోరేజి కింద లెక్క. వచ్చే మే నెలాఖరు వరకు రాష్ట్రంలో

## మొదటిపేజీ తరువాయి

412 టీఎంసీల నీటి అవసరాలు ఉంటాయని అధికారులు లెక్కలు వేశారు. రబీ సాగుకు 318 టీఎంసీలు, పరిశ్రమలకు 17 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 77 టీఎంసీలు అవసరమవుతాయి. ఇవన్నీ పోను వచ్చే నీటి సంవత్సరం ప్రారంభం నాటికి 133 టీఎంసీలు వినియోగానికి అందుబాటులో ఉంటాయి. పులిచింతలలో ఉన్న 41 టీఎంసీలను కలిపి ఈ లెక్కలు వేశారు. వచ్చే ఖరీఫ్ ముందుగా ప్రారంభించేందుకు వీలవుతుందని అంచనా.

**వచ్చే ఏడాది 1,565 టీఎంసీల లభ్యత!**

గడిచిన ఐదేళ్లలో సగటున రాష్ట్రంలోని అన్ని వనరుల నుంచి కలిపి 2,308 టీఎంసీల నీటి లభ్యత ఉంది. భారీ జలాశయాల్లో 1,815 టీఎంసీలు, మధ్యతరహాలో 493 టీఎంసీల లభ్యత ఉంది. ఆ లెక్కన వచ్చే నీటి సంవత్సరంలో 1,565 టీఎంసీల లభ్యతను జలవనరులశాఖ అంచనా వేసింది. అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండటమే కాకుండా మిగులు కూడా ఉంటుందనేది వారి లెక్క. ఈ లెక్కలకు మరిన్ని తుది మెరుగులు దిద్దుతున్నారు.

# 'అమరావతి సచివాలయంతో హైదరాబాద్ సచివాలయాన్ని పోల్చలేం'

ఉంటాయని మంత్రి నారాయణ తెలిపారు. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. "సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతిలో కట్టే సచివాలయాన్ని హైదరాబాద్ సచివాలయంతో పోల్చుతున్నారు. హైదరాబాద్ సచివాలయాన్ని సీఎం, మంత్రులు, కార్యదర్శులు, సిబ్బంది కోసమే కట్టారు. హెచ్‌ఓడీలు ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. అమరావతిలో కట్టే సచివాలయంలో సీఎం, మంత్రులు, కార్యదర్శులతో పాటు విభాగాధిపతి కార్యాలయాలు, కార్పొరేషన్లు ఉంటాయి. అన్నీ ఒకేచోటకు తీసుకొస్తే ప్రజలకు పరిపాలన తేలిగ్గా ఉంటుందని నిర్మిస్తున్నాం. అమరావతి గురించి పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలి. సగం తెలుసుకుని మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు.

ప్రపంచంలో టాప్-5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తున్నాం. డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, విద్యుత్తు, టెలిఫోన్ కేబుళ్లు అన్నీ భూగర్భంలో వేస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ఒక్కటేనని స్పష్టత ఉంది. వైకాపా రాజధాని ఎక్కడ?" అని ప్రశ్నించారు. "వైకాపా అధినేత జగన్‌కు రివర్ బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలియదు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అమరావతికి జగన్ అంగీకరించారు. నిర్మాణానికి 30వేల ఎకరాలు కావాలని ఆయనే చెప్పారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. రాజధాని రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు అమరావతి రైతులు, మహిళలు ఎంతో ఆనందంతో ఉన్నారు. అమరావతిని ఆపడం ఇక సాధ్యం కాదని తెలిసి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు.

# చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకునిశక్తిమంతమైన భారత్‌ను నిర్మిద్దాం

మన నాగరికతను ధ్వంసం చేశారు. ఆలయాలను దోచుకున్నారు. అయినా మనం మౌనంగా నిలబడ్డాం' అని వ్యాఖ్యానించారు. ప్రతీకారం అనే పదం సరైనది కాకపోవచ్చని అంగీకరిస్తూనే.. చరిత్ర నుంచి వచ్చే ప్రతీకార భావన ఒక శక్తివంతమైన ప్రేరణగా మారాలని ఆకాంక్షించారు. 'గొప్ప భారతదేశాన్ని నిర్మించడం ద్వారా ఆ ప్రతీకారం సాధించాలి' అని డోభాల్ పిలుపునిచ్చారు. 'మన నాగరికత ఎప్పుడూ ఇతరుల ఆలయాలను ధ్వంసం చేయలేదు. ఎక్కడికీ వెళ్లి దోచుకోలేదు. ఇతర దేశాలపై దాడులు చేయలేదు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్న కాలంలోనే మనం అత్యున్నత స్థాయిలో జీవించాం' అని వివరించారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వికసిత భారత్ యువ నాయకుల సంవాదం 2.0 కార్యక్రమం శనివారం అధికారికంగా ప్రారంభమైంది. సోమవారం వరకు కొనసాగనుంది.

# సజ్జల వల్లే జగన్ 151 నుంచి 11 సీట్లకు పడిపోయాడు: బీటీ నాయుడు

గత ప్రభుత్వాన్ని నాశనం చేసింది సజ్జలేనని వైసీపీ నాయకులు బహిరంగంగా చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో సజ్జల ప్రధాన సలహాదారుడిగా ప్రజల ధనాన్ని కాజేశారని ఆరోపించారు. దమ్ము, ధైర్యం ఉంటే పార్టీలో నీ హోదా ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. పార్టీ హోదా లేకుండా కూటమి ప్రభుత్వంపై అవాకులు చెవాకులు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. అమరావతి గురించి సజ్జలకు అసలు ఏమీ తెలియదని, గత ప్రభుత్వంలో అమరావతిని 'భ్రమరావతి', 'శ్మశానం' అని పిలిచారని, ప్లాన్ ప్రకారమే రాష్ట్రాన్ని రాజధాని లేని స్థితికి తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ రోజు పిల్లలను ఏపీ రాజధాని ఏది అని అడిగితే చెప్పలేని పరిస్థితి సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని పేరుతో జగన్ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారని, వాస్తవాలు తెలుసుకున్న ప్రజలు ఎన్నికల్లో వైసీపీకి రెండు అంకెల సీట్లే ఇచ్చారని అన్నారు.అయినా జగన్ తన మాజీ సలహాదారు సజ్జలతో అమరావతి గురించి ప్రెస్ మీట్ పెట్టించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. జగన్ రెడ్డి దొంగల ముఠా అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను సందర్శించాలని సూచించారు. వేల కోట్ల రూపాయలతో రాజధాని నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. "కళ్లు ఉండి చూడలేని కబోదులు మీరు" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజలను మభ్యపెట్టడం కోసమే, కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే సజ్జల మీడియా ముందుకు వచ్చారని బీటీ నాయుడు విమర్శించారు.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు: సజ్జల రామకృష్ణారెడ్డి

అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు. -మిగతా 2లోఅమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు.50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు.

సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథ చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు.

# సంక్రాంతి... స్వగతాలు

'ఓస్... అంతేనా?' అని మాత్రం అనకండి! చెప్పాల్సింది చాలా ఉంది. సోషల్ మీడియా వచ్చాక... నా లక్ష్యమూ పెద్దదైంది. నేను తీర్చిదిద్దే ముత్యాల ముగ్గులకు వాట్సాప్ గ్రూప్స్‌లో కామెంట్లు వెల్లువెత్తాలి. ఫేస్‌బుక్‌లో లక్షల లైకులు రావాలి. ఇన్‌స్టాలో రీల్స్ రీచ్ పెరగాలి. యూట్యూబ్‌లోనూ ట్రెండింగ్‌లో ఉండాలి. అలా అని, ఇదేం పగటి కల కాదు. నా వ్యూహాలు నాకున్నాయి. సంక్రాంతి రోజుల్లో సంప్రదాయ ముగ్గులదే వైభోగమంతా. అందుకే, నానమ్మల్నీ అమ్మమ్మల్నీ బతిమాలి సేకరించిన అరుదైన రంగవల్లికల్ని అప్‌లోడ్ చేస్తా. మిగతా రోజుల్లో మాత్రం, కరెంట్ ఎఫైర్స్‌ను దృష్టిలో ఉంచుకుంటా. అయోధ్య రామాలయం వార్తల్లో ఉన్నప్పుడు నా బాలరాముడి ముగ్గుకు బ్రహ్మాండమైన రెస్పాన్స్ వచ్చింది. ఆపరేషన్ సిందూర్ రోజుల్లో మువ్వన్నెల ముగ్గును వీరజవాన్లకు అంకితమిచ్చి ఫాలోయర్ల ప్రశంసలు అందుకున్నా. అప్పుడప్పుడూ, 'ఈ రంగోలీ ఎలా ఉంది ఫ్రెండ్స్?' అంటూ పోల్ లాంటిదీ పెడుతుంటా. ఇదో ఎంగేజ్‌మెంట్ ట్రిక్. కుదిరితే క్యాప్షన్లూ జోడించాలి. అలా సాహితీప్రియుల్నీ ఆకట్టుకోవచ్చు. నిరుడు సంక్రాంతికే అనుకుంటా...

# భూసమస్యలు పరిష్కారం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 10)

మండలంలో 1300 రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. శనివారం మండలంలో కడవకుదురు, గోనసపూడి మరియు చింతగుంపల గ్రామాల్లో జరుగుతున్న పాసు బుక్ పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ పాల్గొని రైతులకు పట్టాదారు పాస్ బుక్ లను అందజేశారు.ఇ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో భూమికి సంబంధించిన సేవలన్నీ సరళీకృతం అయ్యాయని, భావి తరాల వారు భూ సమస్యలతో ఇబ్బందులు ఉండరాదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ఇ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుజాత, విఅర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమాఖ్య 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 10)

చీమకుర్తి క్రిస్టియన్ పాలెం కమ్యూనిటీ హాల్ నందు మాదిగ ఉద్యోగుల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బొంత ఏసుదాసు, న్యాయవాది పి. బాబురావు మరియు క్రిస్టియన్ పాలెం ఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రాధాన్యం




## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 10)

రైతుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శనివారం ఆయన పొదిలి మండలం దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాలను సమగ్రముగా సర్వే చేసి ఖచ్చితమైన హద్దులతో పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే ప్రక్రియను ఆదివారం నాటికి ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాస్ పుస్తకంలో ముద్రించిన వివిధ అంశాలను రైతులకు స్వయంగా కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. హక్కుదారుని పేరు, భూమి స్వభావము, విస్తీర్ణము, దాన్ని తెలిపేలా మ్యాపును పొందుపరిచిన తీరును, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.





వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 11.01.26
ఆదివారం



# మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేపల్లెలోని ఆయన క్యాంపు (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతులు మండల స్థాయి అధికారుల సేవలు వినియోగించుకోవాలి



రైతులు ఈ సేవ ద్వారా
1 బి పొందవచ్చును
జెసి, ఆర్డీఓలు, తహశీల్దార్లు
జిల్లాలో భూ సమస్యల పై బాగా పని చేస్తున్నారు
భూ సమస్యల పరిష్కరం మండల స్థాయి లోనే పరిష్కారం జరుగుతుంది
జిల్లాలో నిషేధిత భూ సమస్యలు వేగంగా పరిష్కరం జరుగుతుంది
మండల స్థాయిలో వంద సేవలకు పరిష్కరం జరుగుతుంది
ప్రజలు అధికారులకు సహకరించాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పర్చూరు ఇన్‌ఛార్జి, జనవరి 10)
మీ భూమి – మీ హక్కు మంచి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పర్చూరు నియోజకవర్గం పర్చూరు మండలం, అన్నంబొట్లవారిపాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు (మీ భూమి – మీ హక్కు) భుహక్కు పత్రం పట్టా దారు పాస్ బుక్స్ రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ భూమి – మీ హక్కు మంచి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భూ సమస్యల పరిష్కరంతో జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కరంపై జెసి, ఆర్డీఓలు, తహాశీల్దార్లు బాగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రెస్ నందు మంచి నాణ్యత కలిగి తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం గురించి ఇప్పుడు మీకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ పట్టాదారు పాస్ పుస్తకం రెండు రకాల అంశాలకు సంబంధించింది. ఒకటి కరెన్సీ నోటు ఆర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించడం జరుగుతుంది, విదేశాలకు వెళ్లంటే పాస్ పోర్ట్ అవసరం. అది కూడా కేంద్ర ప్రభుత్వం ముద్రిస్తుందని, అదే విధంగా పట్టాదారు పాస్ పుస్తకం కూడా ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ ప్రెస్ మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రింటింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టాదారు పాస్ బుక్ పైన రాజ ముద్ర ఉంటుంది. బుక్ లోపల సువర్ణ అక్షరాలతో రైతు భూమికి సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి. బుక్ వెనకాల భారత దేశం గొప్పదని ఉంటుంది అంటే రైతులకు ఇచ్చే ఈ పాస్ పుస్తకం చాలా ముఖ్యమైందని తెలిపారు. కొన్ని పుస్తకాల్లో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సరిచేసిన తర్వాత వచ్చే నెల 9న రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత సంవత్సరం నుంచి చెబుతున్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరం చేయాలని, రెవెన్యూ సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మధ్య జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్య మంత్రి చెప్పడం జరిగిందన్నారు. గత మూడు నెలల్లో 26 జిల్లాల్లో 8 వందల నిషేధిత భూముల సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అందులో బాపట్ల జిల్లాకు సంబంధించి 350 నిషేదిత భూములు సమస్యను పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఈ మధ్య మన జిల్లా నుండి ఒక రైతు కలెక్టరేట్ వచ్చి నా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలిని మాకు తురికి వివాహం చేయాలి భూమిని అమ్ముదలుచుకోవాల్సిన అవసరం వచ్చిందని ఆర్జి పెట్టుకోవడం జరిగింది. నేను మీ సమస్యను రెండు వారాల్లోగా పరిష్కారం చేస్తానని చెప్పడంతో ఆ రైతుకు నమ్మకం కలగలేదు కానీ కలెక్టర్ గారు చెప్పారని నమ్మకంతో వెళ్లడం జరిగింది. ఆ రైతుకు సంబంధించిన భూమిని రెండు వారాల్లోగా నిషేధిత జాబితా నుండి పేరు తొలగించి ప్రొసీడింగ్ కాపీని వాట్సాప్ మరియు బై పోస్టు ద్వారా రైతుకు పంపించడం జరిగింది. దీంతో రైతు సంతోషంగా స్వీట్ బాక్స్ తీసుకొని కలెక్టరేట్ రావడం జరిగిందని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్ లో కూడా ఎక్కువ భూ సమస్యలు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కోసం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అయితే కొన్ని కుటుంబంలోనే భూ సమస్యలకు సంబంధించి రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ భూ సమస్యలు రెవిన్యూ అధికారులు పరిష్కారం చేయలేరని తెలిపారు. భూమి ఉన్న రైతులు అందరికీ ఒక విన్నపం. 65 సంవత్సరం నిండిన ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలు అందరికి సమానంగా వ్రాసివివ్వండి, ఇంకా ఎప్పటికి ఆ కుటుంబంలో భూ సమస్యలు రావని రైతులకు సూచించారు. నిషేధిత జాబితా నుండి పేరు తొలగించడం చుక్కల భూములు అడంగలు 1బి వంటి రకాల రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిష్కారం కోసం మీ గ్రామంలోని సచివాలయానికి వెళ్లి ఈ సేవ ద్వారా చలానా చెల్లించి గ్రామ సచివాలయంలో ఇస్తే ఇలాంటి భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ప్రతి శనివారం జిల్లా కలెక్టరేట్లో సీనియర్ సిటిజన్ కు నిర్వహించే కోర్టు కేసులో కూడా ఎక్కువ భూ సమస్యలకు సంబంధించి వస్తుంటాయని తెలిపారు. గ్రామ పెద్దలు మీరే కుటుంబ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మరికొన్ని దారి సమస్యలు కూడా రైతులే పరిష్కరించుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ యన్ ఆనంతమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 10)
నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందించేలా గణతంత్ర దిన వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించి ఈ వేడుకలు అక్కడ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. స్థానికంగా ఈ జిల్లాకు సంబంధించిన విశిష్టతలను ప్రజలకు తెలియజేసేలా, అదేవిధంగా వారిలో దేశభక్తి భావం పెంపొందించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు





తీసుకోవాలన్నారు. నూతన జిల్లాలో నిర్వహించే మొదటి గణతంత్ర వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలా, పండుగ వాతావరణంలో అట్టహాసంగా ఉండాలన్నారు. వీటికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం, ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు, (తరువాయి 4లో...)

# కోడిపందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

## జూద క్రీడలు వద్దు - సంప్రదాయ క్రీడలే ముద్దు

## జిల్లా ఎస్పీ వి హర్ష వర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాల పై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయాలి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు మరియు గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు, ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. అలాగే, కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నెంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు

కార్యాలయంలో మంత్రి అనగానికి ప్రకాశం జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగిసేన నరేంద్రవర్మ రాజు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, టిడిపి నాయకులు సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి



జలజీవన్ మిషన కింద తాగునీటి పంపిణీ వ్యవస్థ, అడవుల విశిష్టత, ఉద్యానరంగ ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, ఆర్టిజిఎస్, వాట్సప్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, లీన్ యాప్, రెవెన్యూ క్లినిక్లకు సంబంధించిన స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్థానికంగా జరిగే ఈ వేడుకలను ప్రత్యక్షంగా చూసే అవకాశం వచ్చినందున విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. వీరికి అవసరమైన స్నాక్స్, త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలన్నారు. దేశభక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈనెల 20వ తేదీ నుంచే విద్యార్థులు, మహిళలు, వర్తకులు, తదితర వర్గాలలో అవగాహన కల్పించేలా చర్చా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ భవనాలను, మార్కాపురం పట్టణాన్ని త్రివర్ణ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. వేడుకల సమయంలో ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన స్థాయిలో వైద్య, అగ్నిమాపక, పోలీసు శాఖలు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వేడుకల అనంతరం 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సబ్ కలెక్టర్ నివాసంలో ' ఎట్ హోమ్ ' కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో బి చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)

రైతును రాజు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మార్కాపురం మండలంలోని భూపతిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను నిలువున్న దగా చేశారని త్వరలో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఈ ప్రాంత రైతులు కళ్ళలో ఆనందం చూస్తామని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఈ ప్రాంతానికి దూరం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టిన చరిత్ర వైసిపి పార్టీని అన్నారు. రైతులు పండించిన మిర్చిని నేరుగా అమ్ముకోవద్దని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మిషన్లో ద్వారా మిర్చిని మిర్చి పౌడర్ గా మార్చి అమ్మితే అధిక లాభాలు ఉంటాయని సూచించారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# 99 పైసలకు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు భూములను కట్టబెట్టటం ఏమిటి?

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)




ఒంగోలులోని ఎంసీఏ భవనం నందు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 99 పైసలకు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు భూములను కట్టబెట్టటం ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 99 పైసలకు భూములు ఇస్తే నష్టం ఏమిటని మాట్లాడటం దారుణమన్నారు. ఎన్నికల సందర్భంగా ఎక్కడా కూడా 99 పైసలు భూములు ఇస్తామని చెప్పలేదు కదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలుపరచకుండా పారిశ్రామికవేత్తలకు భారీ స్థాయిలో మేలు చేకూరే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తెస్తానన్నారు. అలాగే 50 సంవత్సరాల వయసు కలిగిన బీసీలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని చెప్పారు. వాటిని అమలు పరచకుండా కాలయాపన చేస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు చేకూరే విధంగా వ్యవహరించటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కదా అని విర్రవీగితే భవిష్యత్తులో ఘోర అవమానానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి మీద ఎన్నో ఆశలతో ఉంటే ప్రజల సమస్యలను వదిలేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై ప్రశ్నించకుండా మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఈవీఎం కాకుండా ఎన్నికలు జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లంతైపోవడం ఖాయమన్నారు. సెంటు భూమిలేని నిరుపేదలకు 99 పైసలకు భూములు ఇవ్వగలరని ప్రశ్నించారు. మరోపక్క తెలుగుదేశం పార్టీ ఆఫీసుల కొరకు కూడా 34 సంవత్సరాల లీజు పేరుతో 99 పైసలకి భూములు తీసుకోవటం ఏమిటని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల భూములను ప్రభుత్వ భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతూ పాలన సాగిస్తున్నారని శ్రీనివాసులు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో గౌడ సంఘ నాయకులు తెల్లపాటి కృష్ణ, యాదవ జేఏసీ జిల్లా నాయకులు దూళ్ళ అప్పారావు, యాదవ్ జిల్లా బీసీ నాయకులు మల్లవరపు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

## ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)



విద్యార్థులను మెరుగ్గా తీర్చి దిద్ది చైతన్యవంతమైన నవసమాజాన్ని తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులే అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మండలంలోని మద్దిరాలపాడు ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో, ఐటిసి కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ, పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) కన్స్ట్రక్షన్ వారి సౌజన్యంతో విద్యాసదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులను ఉపాధ్యాయులు క్రమశిక్షణతో నడిపించి, చక్కటి దిశనిర్దేశం చేయాలన్నారు. తద్వారా క్రమశిక్షణతో కూడిన వ్యక్తి, కుటుంబం, సమాజం పురుడుపోసుకుంటాయన్నారు. తద్వారా దేశ ఔనత్యాన్ని పెంపొందించవచ్చున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ తన చిన్నతనంలో తన గురువుల ద్వారా నేర్చుకున్న క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాప్రమాణాలను మెరుగు పరచడం కోసం విశేష కృషి చేస్తోందన్నారు. ప్రయోగాత్మక విద్యను అందించేందుకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్ ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. ఒడా చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రజాకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, ప్రధాన కార్యదర్శి ధనమూర్తి, స్థానిక నేత గుమ్మడి సాయిబాబా, ఎంపీపీ నలమలపు అంజమ్మ, మద్దిపాడు ఎంసిఎడ్ చైర్మన్ రాజేశ్వరి, వైస్ చైర్మన్ ఖాజావలి, గ్రామ సర్పంచ్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కళాక్షేత్రంలో వైభవంగా నాటకోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)

జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెలా రెండో శనివారం జరిగే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా 103వ నెల కార్యక్రమాలుగా మూడు రోజుల నాటక ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎస్పీబీ కోటీ స్వరాలు వారి ఏసుదాసు పాటల సినీ సంగీత విభావరి జరిగింది. ఆ తర్వాత ఎస్వీ రంగారావు కళా స్రవంతి కాకినాడ వారి "చౌకీదార్ " సాంఘిక నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ నాటికలో సమాజ సేవ చేస్తున్న ఒక ట్రస్టుకు అలాగే రాజకీయ నాయకులకి మధ్య జరిగిన సంఘర్షణలో సమాజ సేవ చేస్తున్న ట్రస్టుదే అంతిమ విజయంగా నాటిక రచయిత దర్శకుడు వెంకన్నబాబు అద్భుతంగా తెలియజేశారు. నటీనటులు తమ ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఆ తర్వాత జరిగిన సభలో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, రాచగల్లు వెంకట్రావు, చైర్మన్ ఏఎంసి సేగ్గం శ్రీనివాసరావు,అధ్యక్షులు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు, వాకా సంజీవరెడ్డి పౌరాణిక రంగస్థల కళాకారులు తదితరులు పాల్గొని పాల్గొన్నారు. తరువాత శ్రీ వెంకట సాయి కృష్ణ నాటక కళామండలి కనిగిరి వారి "బాలనాగమ్మ " జానపద పద్య నాటకం ప్రేక్షకులను అలరించింది. మాయల ఫకీర్, సంగు, పాత్రధారులు, ఇతర నటినటుల నటన ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో రంగ భూమి కళాకారుల సంఘం కమిటీ సభ్యులు అంగలకుర్తి ప్రసాద్ ధేనువకొండ సుబ్బయ్య, మాకా ఆంజనేయులు, బాబురావు, రంగారావు, జి వేంకటరామయ్య, ఏల్చూరి అనంత లక్ష్మి, వాకా సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)

వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 18వ వార్డ్‌లో సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓరవలేకనే విమర్శలు చేస్తున్నారన్నారు. త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లా ను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా హయాములో రాష్ట్రము దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంద అన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దాన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు.

వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వార్డు ప్రజలు పూల మాలవేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

## పాఠశాల ఆవరణంలో రంగవల్లులు తీర్చిదిద్దిన విద్యార్థినిలు





(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 10)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు ఆంజనేయ నగర్‌లోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యందు సంక్రాంతి ముందస్తు ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో పాఠశాల విద్యార్థినులు చాలామంది విద్యార్థినిలు పాల్గొని రకరకాల రంగవల్లులను తీర్చిదిద్దారు, చిన్నారులు వేసిన రంగవల్లు పోటీలకు అతిథులైనటువంటి పాఠశాల సలహాదారుడు రామ్మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందము ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ప్రథమ బహుమతి 8వ తరగతి విద్యార్థినులు యు విజయలక్ష్మి, ఈ మౌనిక, ద్వితీయ బహుమతి 9వ తరగతి విద్యార్థినులు పి లాస్య, ఈ శరణ్య, తృతీయ బహుమతి కూడా 9వ తరగతి విద్యార్థినులు ఈ శ్రావణి, వై హైందవి వీరితో పాటుగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థులకు కాన్సోలేషన్ బహుమతులను గౌరవ సలహాదారుడు రామ్మోహన్ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ కాకా సుబ్రమణ్యం యాదవ్ విద్యార్థినులకు అందజేయడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలను చుట్టుపక్కల ఉన్న పుర ప్రజలు వీక్షించి మరియు ఆనందించడం జరిగింది. చివరిగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. సంక్రాంతి పండగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు సాంప్రదాయాలను ఉట్టిపడేలా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించి ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాసవి స్కూలు నందు ఘనంగా ముందస్తూ సంక్రాంతి వేడుకలు

## వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణ

## అంబరాన్ని అంటిన సంబరాలు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)

మారారపురం పట్టణంలో వాసవి విద్యానికేతన్ నందు ఘనంగా ముందస్తూ సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కె రంగయ్య రంగయ్య, రంజితా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారయణరెడ్డి, డీఎస్పీ యు నాగరాజు, గవర్నమెంట్ దెవలప్ మెంట్ ఆఫ్ స్కూల్ లావణ్య, ప్రిన్సాఫల్ ఆఫ్ ఐడియల్ కాలేజ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కె రంగయ్య ఉద్దేశించి సూర్యుడు మకరం లోకి ప్రవేశించాలన్ని సంక్రాంతి అంటారు. తెలుగు వారు ముఖ్యంగా చేసుకునే యదుగ అన్నారు. రైతులు ధాన్యం ఇంటికి వచ్చి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. డీఎస్పీ యు నాగరాజు అందరికి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం విశిష్ట అతిథులకు ఘనంగా సన్మానం చేశారు. అలాగే చిన్నారులు ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, హరిదాసులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.







# విద్యతోనే సమూల మార్పులు ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 10)

విద్యతో చిన్నారుల జీవితాలలో సమూల మార్పులు సాధించవచ్చునని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక గోమతి పాఠశాల 20వ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివిన చిన్నారుల భవిష్యత్ బంగారు బాటగా తయారవుతుందన్నారు. చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తే జీవితమే వ్యర్థమన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాశాఖలో సమూల మార్పులు తేవడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్య అందిస్తున్న తరుణంలో విద్యా ప్రమాణాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించిన వారికే ఉన్నత భవిష్యత్ ఉంటుందన్నారు. డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ ఉన్నత విద్య నుండే పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా గోమతి పాఠశాల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సిఐ ఉప్పు శ్రీనివాసులు, కరస్పాండెంట్ బాలు ప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం మురళీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.







# 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)



37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 30 రోజుల పాటు అనగా 01-01-2026 నుండి 31-01-2026 వరకు శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన నినాదంతో శనివారం 10-01-2026 మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి వై చందన ఆదేశాల మేరకు మార్కాపురం చుట్టుపక్కల గ్రామాలకి వ్యవసాయ కులీ పనులకు అధిక మోతాదులో ఆటోలు, గూడ్స్ వాహనాలలో ప్రయాణిస్తున్నారని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు అన్నారు. వ్యవసాయ పని నిమిత్తం ఆటోలలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలకు ఇలా ఆటలలో అధిక మోతాదులో ప్రయాణించడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మరి గూడ్స్ వాహనాల్లో ప్రయాణించకూడదని గూడ్స్ వాహనాలు సరుకు రవాణాకు మాత్రమే వినియోగించాలన్నారు. ప్రమాదం జరిగితే కుటుంబమంతా ఆర్థిక ఇబ్బందులు పడతారని, డ్రైవర్స్ కి వ్యవసాయ కూలీలకి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు.

## క్రీడల్లో రాణించాలి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 10)
గ్రామీణ యువత క్రీడల్లో రాణించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. శనివారం మండలంలోని పెద్ద అలవలపాడులో మెగా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. విద్యతో సమానంగా క్రీడల పట్ల యువత మక్కువ చూపాలన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని ప్రోత్సహించారు. ఈ క్రికెట్ పోటీలకు 30 టీములు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పువ్వాడి నగాయ్య, జయమ్మల జ్ఞాపకార్థం పువ్వాడి నాగరాజు బ్రదర్స్ రూ.30,116, నల్లూరు కొండలరావు జ్ఞాపకార్థం ప్రసాద్ ద్వితీయ బహుమతిగా రూ.20,116, పువ్వాడి సురేష్ జ్ఞాపకార్థం వారి తండ్రి బ్రహ్మయ్య రూ.15,116 తృతీయ బహుమతిగా విజేతలకు అందించనున్నారు. క్రికెట్ పోటీల కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పువ్వాడి నాగరాజు, పువ్వాడి బ్రహ్మయ్య, పువ్వాడి మల్లిఖార్జున్, కొల్లా శ్రీరాములు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రానికి నూతన బస్సు సర్వీసు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 10)
ప్రయాణికుల సౌకర్యార్థం సోమవారం ఉదయం 8 గంటలకు కనిగిరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రానికి నూతన బస్సు సర్వీసును కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించనున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఆర్టీసీ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ నూతన సర్వీసుతో కనిగిరి ప్రాంత ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్‌టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.

## ప్రజలకు సైబర్ నేరగాళ్లు, చైన్ స్నాచింగ్‌లపై శక్తి టీం అవగాహన




(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 10)
బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ పరిధిలోని కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో శ్రీ గంగ పార్వతి సమేత శివలయం సమీపంలో శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు ఆధ్వర్యంలో శక్తి టీం ఆధ్వర్యంలో సైబర్ నెరగాళ్ళ, చైన్ స్నాచింగ్ లపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇ సందర్భంగా శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాలను నివారించేందుకు, ముఖ్యంగా పండుగల సమయంలో చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రభావంతో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. సైబర్ నేరాలు, బాల్యవివాహాల దుష్పరిణామాలపై కూడా శక్తి టీం సభ్యులు అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా శక్తి టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను వినడం మోక్షదాయకదాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను వినడం మోక్షదాయకమని ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలు గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో గత 26 రోజులుగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్దానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు చేసిన తిరుప్పావై ప్రవచనాన్ని ఆయన విన్నారు. అనంతరం మందిరంలోని శ్రీ కృష్ణభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుం శ్రీనివాసులు రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ఎంతో పురాతనమైన గీతామందిరంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం ఎంతో విశేషమన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్న పొన్నూరు వెంకటశ్రీనివాసులును ఆయన అభినందించారు. తన సొంత బాణితో ప్రేక్షకులు మెచ్చే విధంగా ఆధ్యాత్మిక ఉపన్యాసకులను నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులు మరో చాగంటి, మరో గరికిపాటి నరసింహారావులా ఆధ్యాత్మిక రంగంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ గోదాదేవి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాత ప్రసాద్, బాపూజీ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చెంచయ్యగుప్త, ఏల్చూరి అనంతలక్ష్మి, చల్లా నాగేశ్వరమ్మ, ఐ.మురళీకృష్ణ, మొవ్వ నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు, కల్లగుంట కృష్ణయ్య, ఎన్నూరి నాగేశ్వరరావు, యత్తపు కొండారెడ్డి, ఆదిమూలపు సుబ్బారావు, గీతా మందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# శర్మ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
ఒంగోలులోని సిఎస్ఆర్ శర్మ కళాశాలలో విద్యార్థులు శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మొలకలపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతిలో సంక్రాంతి పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. భోగి మంటను వెలిగించడంతో భోగి పండుగనాడు పిల్లలకు తలపై భోగి పళ్ళు పోయడంలోని అంతరార్థాన్ని ఆయన వివరించారు. భోగి పళ్ళు శ్రీమహావిష్ణువు యొక్క ప్రతిరూపమని తెలిపారు. పిల్లలకు భోగిపళ్ళు పోయడం వల్ల వారికి శ్రీమహావిష్ణువు యొక్క అనుగ్రహం ప్రాప్తిస్తుందని తెలిపారు. సంక్రాంతి ప్రధానంగా రైతులకు సంబంధించిన పండుగని వివరించారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం మకర సంక్రాంతి అని ఆనాటి నుండి ఉత్తరాయణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కనుమ పండుగ రోజు పంటలు సాగు చేయడంలో ఉత్పత్తిలో తరలింపులో రైతులకు అమితంగా తోడ్పడే పశు సంపదను గౌరవించే రోజు కనుమ పండుగని వివరించారు. ప్రజలు పాశ్చాత్య సంస్కృతి ప్రభావానికి లోను కాకుండా తమ భాషను సంస్కృతిని సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని కోరారు. సంక్రాంతి అందరికీ భోగభాగ్యాలను ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

సంక్రాంతిని పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీ...

క్రికెట్ పోటీల విజేతలకు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ శర్మ విద్యాలయ ప్రిన్సిపాల్ దిగ్విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో చక్కగా రాణించాలని ఉజ్వలమైన భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల తెలుగు అధ్యాపకులు మాజేటి వెంకటసుబ్బయ్య శాస్త్రి, కంప్యూటర్ లెక్చరర్ సురేంద్ర, తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంక్రాంతి సందర్భంగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రిని ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.







# వాలీబాల్ పోటీలలో సత్తా చాటిన బద్వేల్ యువత



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 10)
స్వామి వివేకానంద జయంతి నేషనల్ యూత్ డే పురస్కరించుకుని కడపలో యువతకు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ మేరకు ఈ పోటీలలో దాదాపు 20 టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలలో బద్వేల్ ఆటగాళ్లు తమ ధైర్యాన్ని, సమర్థతను ప్రదర్శించారు. భారత ప్రభుత్వం యువజన క్రీడా వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మైభారత్ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో 15 నుంచి 29 సంవత్సరాలలోపు ఉన్న యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్న బద్వేల్ జట్టు ఆటగాళ్ల సమన్వయం, ఉత్సాహం, పటిష్ట అనుభవం ఇతర జట్లతో పోటీగా నిలబడింది. ఈ హోరాహోరి పోటీలలో కడప జట్టు ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో బద్వేలు జట్టు నిలిచింది. వీరికి అధికారులు పథకాలు, మెడల్స్ అందించారు. ఈ మేరకు బద్వేలు టీములో ఆడిన కే సుభాన్, కే వంశీ, సి అఖిల్, పి మల్లయ్య, ఎం లోకేష్, పి శేఖర్‌లను బద్వేలు ప్రజలు అభినందించారు.

# అధిక ధరలకు టికెట్స్ అమ్మకుండా చర్యలు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 10)
సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణించడం వలన ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో, ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్మకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ రోజు అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. నిర్దేశించిన ధరల కంటే 50% మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. జిల్లాలో గల రవాణా అధికారులు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులు పెడతామని తెలియజేశారు. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 ఖ 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. ఈ రోజు నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ చెప్పడం జరిగిందని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి తెలియచేశారు.

# డాక్టర్ సుధాకర్ కుటుంబానికేనా కోటి రూపాయలు?

## చీరాల కిరణ్, కోడి కత్తి శీను కుటుంబాలకు కూడా కోటి రూపాయలు ఇవ్వాలి ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరిన దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
జగన్ హయాంలో కరోనా కాలంలో మాస్కులు కావాలి అన్నందుకు విశాఖపట్నంలో ప్రభుత్వ డాక్టర్ సుధాకర్‌ని పోలీసులు కొట్టి జైలుకి పంపిన ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాయశ్చిత్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోటి రూపాయలు మంజూరు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తెలిపారు. శనివారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై పోలీసులు కొట్టి బేడీలు వేసి అవమానించారన్నారు. తరువాత కాలంలో సుధాకర్ మరణించిన తర్వాత అతని కుమారుడు లలిత ప్రసాద్‌కు సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చారన్నారు. కానీ మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డాక్టర్ సుధాకర్ కుటుంబానికి ప్రత్యేకంగా కోటి రూపాయలు మంజూరు చేసి అతని కుమారుడు లలిత్ ప్రసాద్‌ను సహకార శాఖ నుండి ప్రత్యేకంగా రెవెన్యూ శాఖకు బదిలీ చేసి రెవెన్యూ డిపార్ట్మెంట్లో డిప్యూటీ తాసిల్దార్‌గా ప్రత్యేక పోస్ట్ కేటాయించటం చంద్రబాబు మనువాదానికి నిదర్శనమన్నారు. జగన్ హయాంలోనే చీరాలలో ఎరిచెర్ల కిరణ్ అనే మాల యువకుడిని పోలీసులు నడిరోడ్డు పై కొట్టి చంపిన ఘటన కూడా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించి జగన్ పాలన పై వ్యతిరేకించిన అంశం అన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాల కులానికి చెందిన చీరాల ఎరిచెర్ల కుటుంబానికి డాక్టర్ సుధాకర్ కుటుంబానికి ఇచ్చినట్లే కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వలేదన్నారు. తరువాత విశాఖపట్నంలోనే జగన్ పై కోడి కత్తితో దాడి చేశాడు అనే సాకుతో కోడి కత్తి శీను ను అరెస్టు చేసి ఐదు సంవత్సరాల పాటు బెయిల్ రాకుండా చేసి కోడి కత్తి శ్రీనును జగన్ బాధితుడైన కోడి కత్తి శీను కి కూడా కనీసం అరకోటి రూపాయలు అయినా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ అయిన వీధి సుబ్రహ్మణ్యంను కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఘటన కూడా జగన్ ప్రభుత్వ పతనానికి పునాదిరాయి అన్నారు. కనుక కృతజ్ఞతగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాల కులస్తుడైన వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూడా మరో అర కోటి రూపాయలు అయినా ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వలేదన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో భక్తి శీను అనే మాల యువకుడిని మామిడికాయలు దొంగతనం చేశాడని కొట్టి చంపి పంచాయితీ భవనంలో ఉరేసిన ఘటన కూడా జగన్ ప్రభుత్వ పాలనలో దళిత వ్యతిరేకతకు దోహత పడిందన్నారు.




కాబట్టి మాల మాల కులస్తుడైన భక్తి శీనుకు కుటుంబానికి మరో అరకోటి రూపాయలు ఎక్స్రేషియా ప్రకటించ వలసింది అన్నారు. ప్రకాశం జిల్లా దేవరపల్లిలో అన్ని కులాల చెరువుల భూములను యధావిధిగా ఉంచి కేవలం మాల కులస్తుల చెరువులను పూడ్చి ఆక్రమించిన మాలోళ్ళ జీవన ఉపాధిని తూట్లు పొడిచిన అందుకు మాల బాధితులకు వాటి ఎక్స్రేషియా ఇవ్వవలసి ఉంది అన్నారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో జగన్ హయాంలో చింతగుండ్ల జీవన్ అనే మాల యువకుడిని రెడ్డి సామాజిక వర్గం హత్య చేసిన ఘటనలో కూడా కేసును క్లోజ్ చేసి రెడ్డి హంతకులను అరెస్టు చేయనందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం మరో అరకోటి రూపాయలు ఇవ్వవలసి ఉంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం మాదిగ పక్షపాతిగా విశాఖ డాక్టర్ సుధాకర్ కుటుంబానికి కోటి రూపాయలు మంజూరు చేసి జగన్ పాలన బాధితులైన చీరాల కిరణ్,కోడి కత్తి శీను, వీధి సుబ్రహ్మణ్యం, భక్తి శీను, చింతకుంట్ల జీవన్, తదితర బాధిత మాల కుటుంబాలకు ఎక్స్రేషియా ఇవ్వకపోవడం చంద్రబాబు కూటమి ప్రభుత్వ మాల అణిచివేతకు, వివక్షతకు నిదర్శనమని నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి రమణయ్య, వాసు మళ్ళీ నాగార్జున, చప్పిడి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ శివ కృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 10)
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా కంభం మండలం జంగం గుంట్ల వద్ద ఉన్న (ఎన్ హెచ్ 544డి) జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారు, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేశారు. అలాగే రహదారిపై ప్రయాణించే





ప్రజలకు రోడ్ సేఫ్టీ నిబంధనలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మీరు క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారని మీ కుటుంబ సభ్యులు మీకోసం ఎదురుచూస్తూ ఉంటారన్న విషయం గుర్తుంచుకోవాలని, హెల్మెట్ వాడడం వలన ఏదైనా రోడ్డుప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ తలకు రక్షణగా ఉంటుందని ఎస్సై వాహనదారులకు సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఎస్ఐ శివకృష్ణారెడ్డి తెలిపారు.

# కలెక్టరేట్‌లో జరిగే నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 10)
కలెక్టరేట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ఈ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. అంతర్గత రోడ్లు, గ్రీనరీ, ' మీకోసం ' హాలు ఉండాల్సిన తీరు, ఈ ప్రాంగణంలో చేపట్టే ఇతర నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాటికి పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండాలని చెప్పారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.










# గాలి పటాలను దూరంగా ఎగురవేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 10)
గాలి పటాలను కరెంటు తీగలకు దూరంగా ఎగుర వేయాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు గాలిపటాలను ఎగురవేస్తుంటారని, అందువల్ల కరెంటు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఆడుకోవాలని సూచించారు. గాలిపటాలు కరెంటు తీగల మధ్య చిక్కుకున్నప్పుడు వాటిని తీయకూడదని కోరారు. తద్వార ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. గాలిపటాలను చిన్నారులు, విద్యార్థులు, పెద్దల పర్యవేక్షణలో ఎగుర వేయాలని కోరారు. ఎక్కడైనా గాలిపటాలు కరెంటు తీగల మధ్య చిక్కుకున్నప్పుడు విద్యుత్‌శాఖ సిబ్బందికి తెలియజేయాలని, వెంటనే టోల్ ఫ్రీ 1912, ఎల్‌యుంసి 9440817491 నంబర్‌కి కాల్ చేసి తెలిజచేయగలరని కోరారు. సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు ఆకాక్షించారు.

# ఎస్‌సివికె వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)
కొప్పరపు వెంకట కృష్ణ నిలయం (రీడింగ్ రూమ్) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రెటరీ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, అందులో భాగంగా చలికాలంలో దుప్పట్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని అటువంటి వారందరికీ ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు ఆర్ కె జీ నరసింహం, యక్కలి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, సయ్యద్ గఫార్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర అనుబంధ కమిటీ నియామకం

## రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఏరువా సేనారెడ్డి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 10)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర అనుబంద విభాగ కమిటీలలో వివిధ హోదాలలో పలువురిని నియమించినట్లు పార్టీకేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఏరువా సేనారెడ్డిను నియమించినట్లు పార్టీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు అవకాశం కల్పించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సంపూర్ణ విజయం సాధించా

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 10)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారు పార్టీ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సంపూర్ణ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. పని చేసిన వారికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## యుటిఎఫ్ గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంకు బయలుదేరిన సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 10)**

గిద్దలూరు డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండల శాఖలకు సంబంధించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు శనివారం గుంటూరులో జరుగుతున్న 51.వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి 60 మంది ఉపాధ్యాయులు జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఆధ్వర్యంలో బయలుదేరారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు హాజరు కావడానికి బాధ్యత వహించిన గిద్దలూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రా రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఆడిట్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయ చంద్రా రెడ్డి, బి. రంగారెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఈ. వెంకటేశ్వర్లకు రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పిచ్చయ్యలు ఉద్యమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# నన్ను గెలిపించిన నా ప్రజలకోసమే ఈ సంక్రాంతి సంబరాలు

**సంక్రాంతి అంటే ఎర్రగొండపాలెమే గుర్తుకు రావాలి**
**రైతుల ఆత్మగౌరవానికి ప్రతీకగా**
**ఎర్రగొండపాలెం సంక్రాంతి వేడుకలు**
**నాలుగు రోజుల పాటు**
**యర్రగొండపాలెంలో సంక్రాంతి సందడి ఎద్దుల పోటీలు, ముగ్గుల పోటీలు**
**రాజకీయాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలు ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 10)**

నన్ను గెలిపించిన నా ప్రజలకోసమే ఈ సంక్రాంతి సంబరాలు అని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఈ ఏడాది సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తారిపర్తి చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం ఆయన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలు రాజకీయాల కోసం కాకుండా, ఎర్రగొండపాలెం ప్రజల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణ కోసం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి తెలుగు ప్రజల పెద్ద పండుగ అని, ఈ పండుగను ఎర్రగొండపాలెం స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గుర్తుండిపోయేలా నిర్వహించాలనే ఉద్దేశంతో నాలుగు రోజుల పాటు (11 నుంచి 14వ తేదీ వరకు) వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే 15వ తేదీన ఒకరోజు అదనంగా నిర్వహించే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం జిల్లాకు చెందిన సంప్రదాయ ఎద్దుల పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎద్దుల పోటీల్లో పాల్గొనే రైతులకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ బహుమతులు అందజేయడంతో పాటు, మొత్తం రూ.15 లక్షల వరకు ప్రైజ్ మనీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీనియర్ కేటగిరీలో పాల్గొనే ఎద్దులకు కన్సోలేషన్ ప్రైజ్ కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మహిళల అభ్యర్థన మేరకు ముగ్గుల పోటీలను కూడా ఏర్పాటు చేయగా, సుమారు 200 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో



పాల్గొనే వారందరికీ భోజనం, తాగునీరు, టెంట్లు, విశ్రాంతి ఏర్పాట్లు, హెల్త్ క్యాంప్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పోలీస్ శాఖతో ముందుగానే అనుమతులు తీసుకుని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ పెద్దలు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతిరోజూ మీడియా పాయింట్ ఏర్పాటు చేసి, అతిథులు తమ అభిప్రాయాలను వెల్లడించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మీడియా మిత్రులందరికీ ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ, వారికి కూడా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం పూర్తిగా సాంస్కృతిక కార్యక్రమం మాత్రమేనని, రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఎర్రగొండపాలెం పేరు సంక్రాంతి వేడుకలతో రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా చేయడమే లక్ష్యమని చెప్పారు. అందరూ కలిసి సహకరిస్తే, ఈ సంక్రాంతి సంబరాలు ఎర్రగొండపాలెం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, సింగారెడ్డి పోల్‌రెడ్డి, గంట వెంకట రమణారెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, చాపల మడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# పల్నాడు కాలేజీలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 10)**

పల్నాడు జూనియర్ కాలేజీలో ముందుస్తు సంక్రాంతి వేడుకలును ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వేడుకగా ముత్యాల రంగవల్లులు, కోలాటాలు, గాలిపటాల ఎగురవేసే కార్యక్రమాలు, భోగి మంటలు వంటి అనేక సాంప్రదాయమైన సంక్రాంతి వేడుక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య మాట్లాడుతూ తెలుగింటి వాకిళ్లలో జరుపుకునే ఘనమైనటువంటి సంక్రాంతి పండుగ వేడుకలను, తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను నేటితరం విద్యార్థినీ విద్యార్థులకు తెలియచేయాలనే సంకల్పంతో జరిపిన ఈ కార్యక్రమాన్ని ఘనమైన వేడుకగా నిర్వహించిన పల్నాడు జూనియర్ కాలేజ్ యాజమాన్యాన్ని కొనియాడారు. నిర్వహించిన ముగ్గుల పోటీలకు సంబంధించిన జడ్జిలుగా నూతలపాటి సుష్మ, పఠాన్ మస్తాన్ బి వ్యవహరించారు. రంగవల్లుల కార్యక్రమంలో గెలిచిన విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కుటుంబ బాంధవ్యాలను గొప్పగా తెలిపే సంక్రాంతి పండుగ ప్రాధాన్యత తెలుసుకొని, చిన్న బిన్న మౌతున్నటువంటి కుటుంబ వ్యవస్థలు బలంగా మార్చే సత్తా యువతకే కలిగి ఉందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి తెలిపారు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నటువంటి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కళాశాల ప్రిన్సిపాల్ నూతలపాటి శివభాస్కర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.





## బాల్య వివాహాల పై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 10)**

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని అంగన్వాడి సెంటర్‌లో ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు ముక్తి భారత్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ కిశోర బాలికలకు బాల్య వివాహాలను చేసుకోవడం వలన కలిగే నష్టాలను వివరించడం జరిగింది. అలాగే బాల్య వివాహాలు చేసుకోవడం వలన పుట్టే బిడ్డలు పౌష్టికాహార లోపంతో పుడతారని. ప్రసవం సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంటుందని వివరించడం జరిగింది. శుభ్రత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పౌష్టికాహారం ఎలా తీసుకోవాలి అనే విషయాల గురించి వివరించడం జరిగింది. మహిళలను గ్రూపులుగా తయారుచేసి శిశు సంక్షేమంలో జరిగే కార్యక్రమాలన్నింటిలోనూ మేము వారిదిగా ఉంటామని. ఇందులో భాగంగా కిషోర బాలికలు, తల్లులు, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, కసు కుర్తి కోటేశ్వరమ్మ, జూపూడి ప్రవీణ పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com